సూర్య
www.suryaa.com
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
గురువారం 17 అక్టోబర్ 2024 : పేజీలు 8


# మండలంలో నీట మునిగిన వరి



రాజంపేట మేజర్ న్యూస్: రాజంపేట ప్రాంతంలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలం లోని పలు గ్రామాల్లో వరి పొలాలు నీట మునిగాయి. రాజంపేట మండలం గుండ్లూరులో మరికొన్ని గ్రామాల్లో చేతికొచ్చిన పంట నీటిపాలైంది. దాదాపు 100 ఎకరాలపైన వరి దెబ్బతింది. అధికారులు పంట నష్టంపై పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక పంపి తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## పుల్లంపేట తహాశీల్దార్ అరవింద్ కిషోర్



పుల్లంపేట, మేజర్ న్యూస్ భారీ వర్షాలు పడుతున్నందువలన ప్రజల అప్రమత్తంగా ఉండాలని, ఎవరూ కూడా వాగులు వంకలు, చెరువుల దరిదాపుల్లోకి వెళ్ళకూడదని, ప్రజలకు 24 గంటలు అధికారులు అందు బాటులో ఉంటారని పుల్లంపేట తాహసిల్దార్ అరవింద్ కిషోర్ తెలియ జేశారు. బుధవారం నాడు పుల్లంపేట మండల పరిధిలోని వాగులు, వంకలు, చెరువుల ను పరిశీలించారు. ఈ సందర్భంగా సాదువారి పల్లి గ్రామానికి ఆనుకుని ఉన్న వంక లో నీరు ఉధృతంగా రావడంతో అక్కడ ప్రజలు ఎవరు చేరకుండా భారీ కేడ్లు ఏర్పాటు చేశారు. సాదువారి పల్లి లో వంక సాగుతున్నడంతో సబ్ కలెక్టర్ వైకుం నదియాదేవి అక్కడికి వెళ్లి పరిశీలించి తగు సూచనలు సలహాలు అందించారు. ఈ సందర్భంగా అరవింద్ కిషోర్ మాట్లాడుతూ తుఫాను ప్రభా వంతో భారీ వర్షాలు కురుస్తున్నాయని ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటూ అత్యవసరమైతేనే బయటికి రావాలని, నీటి ప్రవాహాల వద్ద వెళ్లకూడదని, ముఖ్యంగా చిన్నపిల్లలను బయటకు వదల వద్దని, విద్యుత్‌తో జాగ్రత్తగా ఉండా లని, 24 గంటలు గ్రామాలలో అధికారులు అందుబాటులో ఉంటారని, ఎటువంటి సమస్య ఉన్న తమకు సమాచారం అందిస్తే అన్ని సేవలు అందిం చేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన తెలియజేశారు. నిర్లక్ష్యం ప్రమాదానికి కారణం అవుతుందని తెలియజేశారు.

# జలమయమైన నగర వీధులు

## నీట మునిగిన 48 డివిజన్

## చెరువును తలపిస్తున్న లోహియా నగర్, కృపా కాలనీ





కడప సిటి మేజర్ న్యూస్: నగర వీధులన్ని జల మయ్యాయి. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల నగర శివార్లలో ఉన్న వున్న 48వ డివిజన్ లోని కృపా కాలనీ, బుడగజంగం కాలనీ, ఎస్బిఐ కాలనీ, లోహియా నగర్, యానాది కాలనీ, అహ్మదీయ నగర్ ప్రాంతాలు చెరువులను తలపిస్తున్నాయి. చినుకు పడితే చాలు చిత్తడిగా మారి ఆ ప్రాంతంలోని ఎన్.ఎన్.ఆర్ కాలనీ, ఏ.ఎస్.ఆర్ నగర్ ప్రాంతాలు జలమయ మౌతుండడంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. శాశ్వత పరిష్కారమైన డ్రైనేజీ కాలువ పనులు ఆగిపోవడం వల్ల ఈ ప్రాంతాల నుంచి క్రింది ప్రాంతాలైన కృపాకాలనీ, బుడగజంగం కాలనీ, ఎస్బిఐ కాలనీ, లోహియా నగర్, యానాది కాలనీ, అహ్మదీయ నగర్‌లలో వర్షం నీరు, డ్రైనేజీ నీరు చేరి ఈ ప్రాంతాలు చెరువును తలపిస్తున్నాయి. పేద ప్రజలు కాయకష్టం చేసుకునే వారు బిక్కు బిక్కు మంటూ అరచేతుల్లో ప్రాణం పెట్టుకుని ఈ సమస్య ఎప్పుడు తీరుగుతుందా అని, ఎవరు తీరుస్తారా అని ఎదురు చూస్తున్నారు. ఈ డ్రైనేజీ నీరుతో పాటు వరద నీరు వీధుల్లో ఉండడం వల్ల బయటికి రావడానికి కష్టంగా ఉందంటున్నారు. పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ కాలువలు, సీసీ రోడ్ల పనులు పూర్తి చేస్తే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ప్రజలు ఆశిస్తున్నారు.

# వైకాపా నుండి టిడిపిలోకి చేరికలు

## పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన బీటెక్ రవి





పులివెందుల, మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణ పరిధి లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం సమీపాన ఉన్నటువంటి సారెడ్డి గంగాధర్ రెడ్డి నివాసంలో బుధవారం బీటెక్ రవి ఆధ్వర్యంలో వైకాపా నుండి టిడిపిలోకి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సార్ రెడ్డి గంగాధర్ రెడ్డి బీటెక్ రవిని తన నివాసంలోకి ఘన స్వాగతం పలికి గజమాలతో సత్కరించారు. అనంతరం తుగుట్ల మధు, బ్రాహ్మణపల్లి వెంకట్రాంరెడ్డి ఆధ్వర్యంలో బీటెక్ రవి అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పాలనపై, సంక్షేమ పథకాలపై, ముఖ్యంగా ప్రతి కార్యకర్తను తెలుగుదేశం పార్టీ గుర్తించడం జరుగుతోందని, చంద్రబాబు తోనే రాష్ట్ర అభివృద్ధి పరుగులు పెడుతుందని, రాష్ట్రానికి ప్రజలకు మేలు చేసే కూటమి పార్టీలో తాను ఉండాలని సంకల్పంతో పార్టీలోకి మనస్ఫూర్తిగా చేరడం జరిగిందని, పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేసే విధంగా తోడ్పడతారని ఈ సందర్భంగా తెలియజేస్తూ తన ఆహ్వానం మేరకు వచ్చిన తెలుగుదేశం పార్టీ నాయకులు అందరికీ పెరు పేరున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తుగుట్ల సిద్ధారెడ్డి, సారెడ్డి గంగాధర్ రెడ్డి కుటుంబ సభ్యులు సారెడ్డి పార్థసారధి రెడ్డి, భూమిరెడ్డి పురుషోత్తం రెడ్డి, పోచంరెడ్డి రఘునాథరెడ్డి, షేక్‌బాషా, తిప్పిరి పాటీ రమేష్, జగదీశ్వర్ రెడ్డి, సూర్యనారాయణ, రమేష్ పాల్గొన్నారు.




# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## తహసిల్దార్ బి.రామచంద్రుడు



తొండూరు, మేజర్‌న్యూస్ : తుపాను ప్రభావం కారణంగా భారీ వర్షాలు కురుస్తున్నా నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల తహశీల్దార్ బి రామచంద్రుడు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ ఆదేశాల మేరక్కు పాడి రైతులు పశువులను లోతట్టు ప్రాంతాలలో, వృక్షాలు, టవర్ల కింద మేప కూడదన్నారు. పశువులను ఎలక్ట్రికల్ స్తంభాలకు, వేలాడే తీగలకు, ట్రాన్స్ఫా పార్మర్ల దగ్గర కట్టి వేయరాదన్నారు. పాడి ఆవులను వర్షాలకు తడవకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పంటకు రాత్రి వేళలల్లో కాపలా వెళుతున్న రైతులు తప్పనిసరి పరిస్థితుల్లోమాత్రమే వేళ్ళని ఆయన పేర్కొన్నారు. లోతట్టు ప్రాంతాల్లోని వంకలు వాగులు నదులు కాల్వలు దగ్గర జాగ్రత్త పాటించాలని అన్నార్ను అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు బయటకు రావాలేతప్ప అనవసరంగా ఎవ్వరూ రాకూడదు అన్నారు. మరిన్ని వివరాలు ఫోన్ నెంబర్ 7674950741 సంప్రదించాలన్నారు.

# గంగారపువాండ్ల పల్లెకు సీసీ రోడ్డు మంజూరు



చక్రాయపేట, మేజర్‌న్యూస్: పల్లె పండుగ కార్యక్రమం సందర్భంగా చక్రాయపేట మండలం ఇంచార్జ్ మహేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు గంగారపు వాండ్లపల్లెకు అధికారులు సీసీ రోడ్డు ను మంజూరు చేశారు. దశాబ్దాల కాలంగా రోడ్డుకు నోచుకోని గంగారపు వాండ్ల పల్లెకు రోడ్డును మంజూరు చేయడంతో టిడిపి నాయకులు ఎరికల్ రెడ్డి, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి చక్రాయపేట మండలం పై ప్రత్యేక చొరవ చూపిస్తున్నారని మండల ఇంచార్జ్ మహేశ్వర్ రెడ్డి అన్నారు.ఆర్ అండ్‌బి డీఈ సుధాకర్ రెడ్డి, ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# సమాచారాహక్కుపై అవగాహన



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : 2005 సమాచార హక్కు చట్టం పై బుధవారం నిడ్జి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ రెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ అక్టోబర్ 12, 2005 సంవత్సరంలో భారతదేశ అంతట అమలులోకి వచ్చిందని, సమాచార హక్కు కొరకు దరఖాస్తు చేసిన వ్యక్తికి కోరుకున్న సమాచారాన్ని నిర్ణీత సమయంలో పూర్తి సమాచారము అందజేసి రసీదు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని గ్రామా వ్యవసాయ సహక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గుంతలకు మట్టి వేయించిన సర్పంచ్ యనమల సుధాకర్



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: గత రెండు రోజుల నుండి తుఫాను ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో పోరుమామిళ్ల పట్టణంలోని మెయిన్ రోడ్డులో అక్కడక్కడ లోతుగా గుంతలు ఏర్పడ్డాయి. పరిస్థితిని తెలుసుకున్న మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ మట్టి తోలి గుంతలను పూడ్చుడం జరిగింది. గుంతలను పూడ్చుడంతో వాహనదారులు, పాదాచారులు హర్షం వ్యక్తం చేశారు.

# ఘనంగా వరల్డ్ ఫుడ్ డే వేడుకలు



వేంపల్లె, మేజర్‌న్యూస్: సమతుల్య ఆహారం తీసుకున్నప్పుడు ఆరోగ్యంగా ఉంటామని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమార స్వామి గుప్తా అన్నారు. బుధవారం వరల్డ్ ఫుడ్ డే సందర్భంగా ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సమతుల్య ఆహారం పట్ల శ్రద్ధ చూపడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఆహారం తీసుకోవడంలో పాటించే విధి విధానాలు, అంశాలను వివరించారు. మనల్ని నడిపించే శక్తిరూపం ఆహారమని, ఆరోగ్య అభివృద్ధికి ఆహారం అత్యంత అవసరమన్నారు. ప్రాయశ్చిత్త సంసృతి పోకడాల వల్ల ఎక్కువ మంది జంక్ ఫుడ్‌కు అలవాటు పడుతున్నారన్నారు. దీంతో అనారోగ్య పాలవుతున్నట్లు వెల్లడించారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ దీప్తి, అధికారులు విశ్వనాథ్ రెడ్డి, మధుసూదన్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# మహానంది పల్లెలో పల్లె పండుగ కార్యక్రమం



కలసపాడు,మేజర్‌న్యూస్: మండలంలోని మహానంది పల్లి గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా బుధవారం బద్వేల్ నియోజకవర్గ టిడిపి యువ నాయకుడు కొనిరెడ్డి రితీష్ కుమార్ రెడ్డి పాల్గొని అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటామని జాతీయ గ్రామీ ణ ఉపాధి హామీ పథకం సిమెంట్ రోడ్లు పల్లె ప్రగతికి అవసరమైన అనేక కార్యక్రమాలను ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని ఆయన పేర్కొన్నారు. పల్లె ప్రగతి పండుగ వాతావరణం లో నిర్వహించిన కార్యక్రమంలో మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి భూపాల్ రెడ్డి, సాధనకారి రంతు, మండల తెలుగు యువత అధ్యక్షుడు కల్లూరి దుగ్గిరెడ్డి భాస్కర్ రెడ్డి మండల యువ నాయకుడు పామూరు బాల్రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి మాజీ సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి మాజీ డీలర్ రోశిరెడ్డి, వెంబడి కిరణ్, మలిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, మండల టిడిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తీరం దాటే సమయంలో వర్షాలు

## మండలంలో 56 ఎంఎం వర్షపాతం నమోదు

రాజుపాళెం, మేజర్‌న్యూస్: అల్ప పీడనద్రోణి వాయుగుండంగా మారడంతో మంచి వర్షాలు కురుస్తున్నాయి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది గత రాత్రి బుధవారం సాయంత్రం వరకు కురిసిన వర్షం రాజుపాళెం మండలంలో 56 ఎంఎంగా నమోదయింది వాయుగుండం తీరం దాటే సమయంలో రాయలసీమ జిల్లాల్లో భారీగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు తెలుపుతున్నారు ఇప్పటివరకు అల్పపీడ నద్రోణిప్రభావంతో అడపా దడపాగా కురిసిన వర్షాలు గత రాత్రి నుంచి వర్షాలు ఎక్కువ పడుతున్నాయి గురువారం రాత్రి వరకు ఈ వాయుగుండం ప్రభావం ఎక్కువ ఉండవచ్చని తెలుస్తోంది ఇప్పటికే సాగిన పంటలకు ఈ వర్షంతో ఇబ్బందులు లేకున్నా తీరం దాటే సమయంలో కురిసే వర్షాలు పంటలకు నష్టం వాటిల్లుతుందనే ఆందోళన రైతుల్లో నెలకొని ఉంది ఈ ప్రాంతంలో ఖరీఫ్ సీజన్ నుంచి మినుము పత్తి, జొన్న, వరి పంటలు సాగులో ఉన్నాయి పైతట్టు ప్రాంతాలు ఈ ప్రాంతంలో కురిసిన వర్షానికి మడువంకలో ఓ మాదిరి వర్షం నీటితో ప్రవాహం ఉంది.

# నూతన మద్యం షాపు ప్రారంభం



బ్రహ్మంగారిమఠం,మేజర్‌న్యూస్: బ్రహ్మంగారిమఠం మల్లేపల్లి సమీపంలో లాటరీ ద్వారా దక్కించుకున్న నూతన మద్యం దుకాణాన్ని పుట్ట ప్రభాకర్ యాదవ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మద్యం దుకాణం యజమాని చిలమన నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు మద్యం ప్రియులకు ఎంఆర్పి రేట్లకు అందజేశామన్నారు. కొత్త ప్రభుత్వంలో కొత్త మద్యం ఎలా ఉంటుందో చూడాలని మద్యం ప్రియులు క్యూలో నిలబడి తీసుకున్నారు.

# అక్రమ ఇసుక టిప్పర్ పట్టివేత

## ఎస్సై కొండారెడ్డి

పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ బుధవారం తెల్లవారుజామున పోరుమామిళ్లలోని మలకత్తువ చెక్ పోస్ట్ వద్ద పోరుమామిళ్ల సబ్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డి వాహనాలు తనిఖీ చేయుచుండగా, మైదుకూర్ వైపు నుండి ఎపి39యుయు9518 నెంబర్ గల టిప్పర్ సుమారు 30 టన్నుల ఇసుకను అక్రమంగా, అనుమతులు లేకుండా రవాణా చేయుచుండగా మైదుకూరు కు చెందిన టిప్పర్ డ్రైవర్ కూరాకు సిద్దయ్య మరియు టిప్పర్ యజమాని కుర్ర వెంకటేష్ ఇరువురి పై కేసు నమోదు చేసి టిప్పర్ ను సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

# లారీ బోల్తా




యర్రగుంట్ల మేజర్ న్యూస్: మండల పరిధిలోని డాక్టర్ ఎం వి ఆర్ఆర్‌టిపిపి నుండి జువారి సిమెంట్ ఫ్యాక్టరీ కి ఫ్లయాస్ ను తరలిస్తున్న టిప్పర్ లారీ అదుపుతప్పి బోల్తా పడ్డ సంఘటన బుధవారం యర్రగుంట్ల శివారులలోని సుంకులమ్మ దేవాలయం వద్ద జరిగింది. అధికలోడు తీసుకెళుతున్న ఈ టిప్పర్లు రోడ్డుపై వెళ్తుంటే మిగతా వాహనదారులు భయపడుతుంటారు. ఒక టిప్పర్ లో దాదాపు 40 టన్నుల బరువుతో లయస్ తీసుకెళ్తూ ఉన్న, రవాణా శాఖ అధికారులు అధికలోడు వాహనాలను నియంత్రించే విధంగా కూడా చేయటం లేదు. ఈ అధికలోడు వాహనాలను అరికట్టడంలో రవాణా అధికారులు పోలీసులు వీటిపై దృష్టి చూపాలని స్థానికులు కోరుతున్నారు.

## తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

### ఏఓ ఎస్.రాధ

కురబలకోట మేజర్ న్యూస్ : బంగాళాకాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా గత నాలుగురోజులుగా మండలంలో విస్తారంగా వర్షాలు పడుతున్నందువలన రైతులు అప్రమత్తంగా ఉండాలని కురబలకోట మండల ఏ.ఓ రాధ ఒకప్రకటనలో కోరారు. సీజన్లో పండుతున్న పంటలపట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు. అందుకు గాను వీలైనంత త్వరలో చేలల్లో అధికంగా ఉన్న నీటిని తీసివేయాలి,పంట ఎదుగుదలకు తోడ్పడే విధంగా బూస్టర్ డోస్ ఎరువులు వేసుకోవాలి.అధిక తేమవలన ఉధృతంగా పెరిగే అవకాశాలున్న తెగుళ్ళు,పురుగుల నివారణ చర్యలు చేపట్టాలి. వర్షాలు ఆగిన వెంటనే అంతరాసేద్యం చేసి కలుపు తొలగించుకోవాలి.నెలకొంచెం ఆరిన తర్వాత రసాయనిక ఎరువులను నెలలో వేసుకోవాలని రైతులకు సూచించారు.

## క్రైస్తవుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత : ఎమ్మెల్యే



మదనపల్లె,మేజర్ న్యూస్ : క్రైస్తవుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం నిస్తోందని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు.బుధవారం గ్లోరీ పాస్టర్ అసోసియేషన్ మదనపల్లి అధ్యక్షులు బోనాసి జాన్ బాబు ఆధ్వర్యంలో చర్చి పాస్టర్లు ఎమ్మెల్యే షాజహాన్‌బాషాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా వరద బాధితుల సహాయం కోసం సియం సహాయ నిధికి రూ.10,116 డిడిని అందజేశారు. త్వరలో జరిగే క్రైస్తవ పాస్టర్ల అసోసియేషన్ సన్మాన కార్యక్రమానికి ఎమ్మెల్యేని ఆహ్వానించామని గ్లోరీ పాస్టర్ అసోసియేషన్ మదనపల్లి అధ్యక్షులు జాన్ బాబు తెలిపారు. పాస్టర్లు, క్రైస్తవులతో సమావేశం ఏర్పాటు చేసి ఎమ్మెల్యేని ముఖ్యఅతిథిగా ఆహ్వాని స్తుట్లు పేర్కొన్నారు. క్రైస్తవుల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్లోరీ పాస్టర్ అసోసియేషన్ మదనపల్లి అధ్యక్షులు బోనాసి జాన్‌బాబు, పాస్టర్ జీవరత్నం,సెక్రటరీ పాస్టర్ సంసోన్,పాస్టర్ డానియేల్ నాయక్,ట్రెజరర్ సమూయేలు, నిమ్మనపల్లి సుధాకర్,అహరును పాస్టర్ దేవమణి సామ్యూల్ మరియు కమిటీ సభ్యులు ఎస్బిఐ కాలనీ 29వ వార్డు టిడిపి ఇన్చార్జ్ శ్రీరాములు పాల్గొన్నారు.

## వర్షాలతో నష్టపోయిన నేత కార్మికులను ఆదుకోవాలి

### - హ్యాండ్ లూమ్స్ కమీషనరుకి ఓర్సు వీరభాస్కర్ వినతి



మదనపల్లెటౌన్, మేజర్ న్యూస్ : బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫానుల కారణంగా 10 రోజుల నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో చేనేత కార్మికులు చేనేత రంగానికి సంబంధించిన ఉపాధి లేక నేతన్న లకు తీవ్రంగా నష్టపోయారని వారికి నిత్యవసర సరుకులతో పాటు ఆర్థిక సహాయం అంద జేయాలని ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఓర్సు వీరభాస్కర్ డిమాండ్ చేశారు.ఈ మేరకు బుధవారం మంగళగిరిలోని హ్యాండ్ లూమ్స్ కమీషనర్ రేఖరాణికి ఆయన వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత వృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలు వర్షాల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కావున వారికి 50 కేజీల బియ్యం,1 కేజీ చక్కెర,1 కేజీ కంది పప్పు,2 లీటర్ల పామయిల్ నూనె,1 కేజీ చింతపండు రూ.20 వేలు ఆర్థిక సాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఒక వైపున అద్దె ఇంటిలో నివాసముంటూ,మరోవైపున చదువు తున్నా పిల్లలకు స్కూల్ ఫీజులు కట్టలేక సతమతమవుతున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, మంత్రులు, చేనేత జౌళి శాఖ అధికారులు నేతన్నలపట్ల జాగ్రత్తలు తీసుకొని వారికి అండగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టండి

### కలెక్టర్ చామకూరి శ్రీధర్





అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్: అల్పపీడన ద్రోణి ప్రభావం వలన భారీ వర్షంతో నీరు నిలిచిన గ్రామాలలో అంటువ్యాధులు, డయేరియా ప్రబలకుండా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ శ్రీధర్ చామకూరి వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించడం జరిగింది. 16న బుధవారం జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా రాజంపేట డివిజన్ రైల్వేకోడూరు మండలంలో నేటి ఉదయం నుంచి సాయం త్రం 4 గంటల వరకు దాదాపు 134.4మిమీల వర్షపాతం నమోదు కావడం జరిగింది. ఈ మేరకు బుధవారం రాజంపేట డివిజన్ రైల్వే కోడూరు మండ లంలో భారీ వర్షంతో నీరు నిలిచిన గ్రామాలు గంగేద్దులమిట్ట, జానకీ పురం, సెట్టిగుంట పిహెచ్‌సిలోని శ్రీనివాసపురం, కోడూరులోని నారాయణ స్కూల్‌లో ఏర్పాటు చేసిన సహాయ శిబిరం క్యాంపులో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండయ్య ఆధ్వర్యంలో సిబ్బంది వైద్య శిబిరాలు నిర్వహించి వైద్య సేవలు అందజేయడం జరిగింది. అన్నమయ్య కలెక్టర్ ఆదేశాలు సూచనల మేరకు... అన్ని పీహెచ్సీలలో ర్యాపిడ్ రెస్పాన్స్ బృందాలు ఏర్పాటు చేసు కున్నామని, అవసరమైన మందులు సిద్ధంగా ఉంచుకోవడం జరిగిందని, అవసరమైన చోట వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడానికి అన్ని ఏర్పాటుతో సిద్ధంగా ఉన్నట్లు వైద్యశాఖ అధికారులు పేర్కొన్నారు. ఎప్పటి కప్పుడు పరిస్థితులను గమనిస్తూ ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందిం చేందుకు 24/7 ప్రకారం విధులలో అందుబాటులో ఉండాలని వైద్యాధికారు లకు జిల్లా కలెక్టరు సూచించడం జరిగింది.

## ఆపదలో ఆదుకుంటాం



పుల్లంపేట, మేజర్ న్యూస్ వర్షం ఎక్కువ కురుస్తున్న కారణంగా పుల్లంపేట మండలంలో దగ్గర ఉన్న పంచాయతీ లో ప్రజలు ఎక్కడ అయినా జెసిబి దొరకక ఇబ్బందికి గురవుతుంటే మీ పంచాయితీ ప్రెసిడెంట్ లేదా పంచాయితీ సెక్రటరీ లేదా ఎన్డీఏ నాయకులకు గాని మీరు సమస్య చెప్పుకొని పరిష్కారం చేసుకోవాల్సిందిగా అనపాల చంద్ర శేఖర్ ఫ్రీగా పంపుతామని తెలియజేశారు. ఫోన్ నెంబర్ 9704807472

## పల్లె పండుగతో గ్రామాలకు నూతన శోభ

### టీడీపీ యువ నాయకులు మండిపల్లి లక్ష్మిప్రసాద్ రెడ్డి



రామాపురం మేజర్ న్యూస్: రాయచోటి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సిమెంటు రోడ్లు, డ్రైనేజీ కాలవలు ఏర్పాటు చేసి గ్రామాలను అభివృద్ధి చేయడం జరుగుతుందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరులు డాక్టర్ లక్ష్మి ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రామాపురం మండలం, రామాపురం రాచపల్లి, నల్లగుట్టపల్లె, సరస్వతిపల్లిలో సిసి రోడ్ల నిర్మాణానికి లక్ష్మి ప్రసాద్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా లక్ష్మిప్రసాద్‌రెడ్డి మాట్లా డుతూ...పల్లెల్లో అభివృద్ధిని కాంక్షిస్తూ ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు ఏడు రోజులపాటు పల్లెపండుగ వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వం పల్లెలకు పూర్వవైభవం తెచ్చేందుకే పల్లె పండుగ పేరుతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. రాబోయే రోజులలో ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా లక్ష్మిప్రసాద్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి సిమెంటు రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## పశు యజమానులకు పలు జాగ్రత్తలు



రాజంపేట మేజర్‌న్యూస్ వర్షాలు పడుతున్నందున పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్ల యజమానులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రాజంపేట పశువైద్యశాల సహాయ సంచాలకులు ప్రతాప్ సూచించారు. రాజంపేట మండలంలోని పెద్ద కారంపల్లె, హెచ్.చెర్లోపల్లె, పులపుత్తూరు, మందపల్లి గ్రామాల్లో బుధవారం ఆయన పర్యటించారు. పశువుల మేత, దాణా వర్షంలో తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, దాణా తడిస్తే బూజు పడుతుందని అన్నారు. వర్షంలో మేతకు పంపవద్దని సూచించారు.

## లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ఎస్సై వెంకట సుధాకర్ రెడ్డి

రామాపురం మేజర్ న్యూస్: లిబంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో అక్టోబర్ 15 నుండి 18వ తేదీ వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రామాపురం ఎస్ఐ వెంకట సుధాకర్ రెడ్డి తెలిపారు.

భారీ వర్షాలు, వరదల సమయంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు పాత భవనాలలో ఉండేవాళ్లు వాటిని ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని కృంగే స్వభావం ఉన్న నేల, ప్రదేశంలో నివాసములలో ఉన్నవారు, కొండ చరియలు విరిగిపడే ప్రమాదం ఉన్న ప్రాంతాలలో నివసించేవారు కూడా అక్కడి నుంచి వెళ్లాలని వరద నీళ్లలోకి వెళ్లకుండా ప్రవహించే నీళ్లకు పిల్లలను దూరంగా ఉంచాలని వరద నీటిలో నడవకండి లేదా డ్రైవ్ చేయ కండి, రెండు అడుగుల లోతున్న వరద నీటిలోనూ వాహనాలలో ప్రయాణము చేయరాదు, నీటి ప్రవాహానికి కార్లు కూడా కొట్టుకుపోయే ప్రమాదముంది.

మీరు తడిసిన చేతులతో లేదా నీళ్లలో నిలబడి ఉంటే విద్యుత్ పరికరాలను తాకవద్దు, తడిసిన కరెంట్ స్థంబాలను ముట్టుకోరాదని మురుగు కాలువలు, కల్వర్టులు మొదలైన వాటికి దగ్గరగా వెళ్లవద్దు.విద్యుత్ లైన్ కు తగులుచున్న చెట్లను ముట్టుకోరాదు, గాలి, వర్షం వలన తెగిన విద్యుత్ వైర్లను ముట్టుకోరాదు. కరెంటు ట్రాన్స్ఫర్ కరెంటు లైన్ క్రింద సెల్ ఫోన్ మాట్లాడకూడదు విద్యుత్ లైన్‌కు ఇంట్లోకి వచ్చే సర్వీస్ వైర్ ఏమైన డ్యామేజ్ అయినచో సంబంధించిన అధికారి విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ఆయన ప్రజలను కోరారు.

# జోరు వానలో అభివృద్ధి పరుగులు



పుల్లంపేట,మేజర్ న్యూస్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా బుధవారం అప్పయ్యరాజు పేట గ్రామ పంచాయతీలో రైల్వే కోడూరు శాసన సభ్యులు అరవ శ్రీధర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి పాల్గొని ఉపాధి హామీ పథకం కింద మంజూరైన సీసీ రోడ్లకు భూమి పూజ చేయడం జరిగినది. జోరువానలో కూడా అభివృద్ధి పనులు చేపట్టడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుమారి జయశ్రీ, సి దినేష్ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, ఇంచార్జ్ ఏఈపీఆర్ శ్రీ ఫణీంద్ర బాబు, విస్తరణాధికారి పి.పెంచలయ్య, ఏపీవో శ్రీని వాసులు, పంచాయతీ కార్యదర్శికే ముత్తయ్య, సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు, కూటమి నాయకులు పాల్గొనడం జరిగినది.

# బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డును కైవసం చేసుకున్న మిట్స్ ప్రిన్సిపాల్



కురబలకోట, మేజర్ న్యూస్ : కురబల కోట మండలం,అంగళ్లు వద్ద గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ మిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువ రాజ్‌కు రాష్ట్రస్థాయి ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐఎస్ టిఈ – 2024) బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డును ప్రకటించారు. ఐఎస్ టిఈ మేనేజ్‌మెంట్ కమిటీ వారు రాష్ట్ర స్థాయి ఉత్తమ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్–2023గా జి.కృష్ణ కుమార్ స్మారక రాష్ట్ర అవార్డుకు డాక్టర్ సి.యువ రాజ్‌ను ప్రకటించింది.ఈ అవార్డును 25అక్టోబర్ 2024న కర్నూలు లోని జి.పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీలో జరుగు అవార్డుల ప్రదానోత్సవంలో ఈ అవార్డును అందుకోనున్నారు. ఇండియన్ సొసైటీఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐఎస్‌టిఈ) ప్రతిఏటా ఇంజనీరింగ్ కళాశాల అధ్యాప కులకు విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో ఉత్తమ అవార్డులు ప్రకటిస్తారని, ఈ సంవత్సరానికిగాను బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డు డాక్టర్స్. యువరాజ్‌కు దక్కింది. ఈ సందర్భంగా కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, అధ్యాపకులు విద్యార్థులు యువరాజ్‌కు అభినందనలు తెలియజేశారు.

# సహాయక చర్యలకు సిద్ధమైన హెల్పింగ్ మైండ్స్ బృందం




మదనపల్లె, మేజర్ న్యూస్ : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో అన్నమయ్య జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయని, ఈ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మదనపల్లె చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న వారు సహాయక చర్యలు,ఆహారం కోసం ఎవరైనా ఇబ్బంది పడినా సేవలందించడానికి హెల్పింగ్ మైండ్స్ బృందం సిద్ధంగా ఉందని వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నార్నారు.ప్రజలకు తమ వంతు సహకారం అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు ఫయాజ్, కిరణ్, ఖాజా పాల్గొన్నారు.

# చెరువుకట్టలు దెబ్బతినకుండా పటిష్ట చర్యలు చేపట్టండి

## - క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా



మదనపల్లె, మేజర్ న్యూస్ : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో అన్నమయ్య జిల్లా, మదనపల్లి నియోజకవర్గం వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో చెరువుల స్థితిగతులను పరిశీలించారు. బుధ వారం చీకిలబైలు పంచాయతీలో గల వెంకటమ్మ చెరువు, కదిరమ్మ చెరువు, మేడిపల్లి చెరువు కట్టలను రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలిం చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రభాకర్, మాజీ జెడ్పిటిసి రంగప్ప, తహసిల్దార్ ఖాజా బీ, ఆర్.ఐ రెడ్డప్ప, ఇరిగేషన్ ఏఈ రాయల్‌బాబు, రాజేంద్ర ప్రసాద్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. భారీ వర్షాలకు చెరువుకట్టలు తెగిపోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులతోఎమ్మెల్యే చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో రెండు రోజులుగా నియోజకవర్గంలో వర్షాలు కురుస్తున్నాయని, ఇప్పటికే లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశామన్నారు. భారీ వర్షాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రజలకు సహాయ, సహకారాలు అందించేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు సంసిద్ధంగా ఉండాలని సూచించారు.

# కలెక్టర్ ఆదేశాలతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

## తహశీల్దార్ మురాషవల్లి



సిద్ధవటం మేజర్ న్యూస్ తుఫాను ప్రభావం వల్ల కడప జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ ఆదేశాలతో మండల కేంద్రమైన సిద్ధవటం తాసిల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని మండల తాసిల్దార్ మురా ద్వావలీ తెలియజేశారు మండల కేంద్రమైన సిద్ధవటం తాసిల్దార్ కార్యాలయంలో ఆయన బుధవారం మాట్లాడుతూ తుఫాన్ ప్రభావం వల్ల కడప జిల్లా కలెక్టర్ లోతేటి శివ శంకర్ ఆదేశాలతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి మూడు బృందాలుగాఏర్పాటు చేశామని పెన్నానది పరివాహ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశామని మండల పరిధిలో ఏదైనా విపత్తు జరిగితే సిద్ధవటం జిల్లా ప్రతి హై స్కూల్లో వారికి ప్రత్యేక షెల్టర్ ఏర్పాటు చేశామని పల్లె ప్రాంతాల్లో మా సిబ్బందిని అప్రమత్తం చేశామని పెన్నా నది వరద నీటిమట్టంపై ఇరిగేషన్ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు నివేదిక ఇస్తున్నారని వర్షాల కారణంగా విద్యుత్ స్తంభాలు జాగ్రత్తగా ఉండాలని ఆయన అన్నారు

# భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలి

## - సబ్ కలెక్టర్ మేఘస్వరూప్ సూచన



మదనపల్లె,మేజర్ న్యూస్ : తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండా లని మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ సూచించారు. బుధవారం మదనపల్లి, నిమ్మన పల్లి మండలాల్లో అధికారులతో కలిసి ఆయన చెరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లా డుతూ తుఫాన్ ప్రభావంతో నియోజకవర్గంలో వర్షాలు కురుస్తున్నాయని దీనిని దృష్టిలో ఉంచుకొని అధికారులు ప్రమాదకర స్థితిలో ఉన్న చెరువులను గుర్తించి అవి తెగిపోకుండా చర్యలు చేపట్టలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు. ఇప్పటికే ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ కార్యాలయంలో హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎటు వంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఆయన చర్చించారు. సబ్ కలెక్టర్ వెంట తహసిల్దార్లు, ఈఈలు, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

# ఎన్.డి.డి.సి నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టాలి

## - టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్



మదనపల్లె, మేజర్‌న్యూస్ : గత ప్రభుత్వ హయాంలో నేషనల్ డైరీ డెవలప్మెంట్ కార్పొ రేషన్ క్రింద పాల డైరీల అభివృద్ధి కోసం తీసుకొన్న నిధులు దుర్విని యోగం చేశారని టిడిపి రాజంపేట పార్ల మెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ ఆరోపించారు. బుధవారం ఆయన తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ పాల డైరీలు ఆధునికరణ కోసం రెండు వేలకోట్లు ఋణం తీసుకోని గత ప్రభుత్వం ఆ నిధులను దుర్వినియోగం చేసిందని నిప్పులు చెరి గారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ చేయాలని డిమాండ్ చేశారు. డైరీ వ్యవస్థను నిర్వీర్యం చేయడంతో పాటు అమూల్ డైరీకి అప్పగించి పాడి రైతులకు అన్యాయం చేశారన్నారు. కేవలం హెరిటేజ్‌ను నాశనం చేయాలనే ఉద్దేశ పూర్వ కంగానే డైరీ వ్యవస్థను గత ప్రభుత్వం నాశనం చేయగా నేడు అమూల్ డైరీ కూడ ఎత్తిపోయే పరిస్థితికి చేరుకొందన్నారు.నేషనల్ డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ క్రింద మంజూరు చేసిన నిధులపై సమగ్ర విచారణ జరిపించి పాల డైరీ వ్యవస్థను ఆధునికరించాలని ఆయన డిమాండ్ చేశారు.

# ప్రతి గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజి కాలవలు ఏర్పాటు

## టీడీపీ యువ నాయకులు శ్రీ డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి

లక్కిరెడ్డిపల్లి, మేజర్ న్యూస్ లక్కిరెడ్డిపల్లె మండలంలోని ప్రతి గ్రామంలో సిమెంటు రోడ్లు, డ్రైనేజీ కాలవలు ఏర్పాటు చేసి గ్రామాలను అభివృద్ధి చేయడం జరుగుతుందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరులు శ్రీ డాక్టర్ లక్ష్మి ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం లక్కిరెడ్డిపల్లి మండలం దిన్నపాడు, చింతకుంటపల్లి, అనంతపురం ఈడిగపల్లి లో సిసి రోడ్ల నిర్మాణానికి లక్ష్మి ప్రసాద్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పల్లెల్లో అభివృద్ధిని కాంక్షిస్తూ ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు ఏడు రోజులపాటు పల్లెపండుగ వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. పల్లెపండుగ వారోత్సవాల్లో భాగంగా గ్రామాల్లో త్రాగునీరు, విద్యుత్తు, రహదారులు, డ్రైనేజ్ వంటి మౌలిక సదుపాయాల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున పల్లెపండుగ వారోత్సవాలను నిర్వహిస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 4500 కోట్లతో 30వేల పనులకు శ్రీకారం చుట్టడం జరిగిం దన్నారు. దీంతో ప్రతి గ్రామంలో నూతన శోభ సంతరించుకోనుందన్నారు. ఇప్పుడు శంకుస్థాపనలు చేసిన పనులన్నింటినీ సంక్రాంతి నాటికి పూర్తి చేసేం దుకు ప్రణాళిక రూపొందించామన్నారు. ప్రభుత్వం పల్లెలకు పూర్వ వైభవం తెచ్చేందుకే పల్లె పండుగ పేరుతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నా మన్నారు. ఈ సందర్భంగా లక్ష్మీ ప్రసాద్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి సిమెంటు రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డి పల్లి మండల నాయకుడు యనమల మదనమోహన్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు జయరాం మండల నాయకులు ధర్మరాజు షఫీ నాయక్ నాగరాజు చిట్టిబాబు వెంకట రమణ చంద్రశేఖర్ మల్లికార్జున బషీర్ రహమ్మద్ పీర్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.



# వర్షాలు తగ్గినంతవరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## ఆర్డీవో జాన్ మెరివిన్ పాలపర్తి



కమలాపురం, మేజర్‌న్యూస్: వస్తున్న వర్షాలు తగ్గేంత వరకు అధికారులు అప్రమత్తంగా ఉండి లోతట్టు ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించాలని ఆర్డీవో జాన్ ఎరివిన్ పాలపర్తి తెలిపారు బుధవారం కమలాపురం తాసిల్దార్ కార్యాలయం ఆకస్మికంగా తనిఖీ చేశారు కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు అనంతరం సిబ్బందితో సమావేశమయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అధిక వర్షాలు కురుస్తున్నాయని రెవిన్య పరిధిలోని అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు ప్రస్తుతము తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉందని ప్రజలకు ఎలాంటి నష్టాలు కలగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి అధికారిపై ఉందన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే అర్జీలని పెండింగ్ లేకుండా పరిష్కరించమని అధికారులకు సూచించారు ఎన్నో వయ ప్రయాసలకు వచ్చి తమ సమస్యలను తెలుసుకోవడానికి మీ వద్దకు వస్తారని వారిపై కరుణ చూపి సమస్యలు పరిష్కరించాలని తెలిపారు అదేవిధంగా నేషనల్ హైవేకి సంబందించిన పెండింగ్ పేమెంట్స్‌ని పూర్తి చేయమని మరియు మండలములో ప్రజలకు సంబంధించిన సమస్యలు వున్న యెడల త్వరగా పరిష్కరించమని తెలుపుతూ ఆదేశించి వున్నారు. అలాగే ప్రస్తుతం పడుతున్న వర్షాల ప్రభావం వలన పెన్నా మరియు పాపాగ్ని నదుల పరివాహక లోతట్టు గ్రామాల వారికి అప్రమత్తం చేయమని మరియు తుఫాను వలన ఏవైనా గ్రామ ప్రజలు నష్టపోయిన యెడల సంబందిత వీఆర్వో లను సమాచారము సేకరించి కంట్రోల్ రూమ్‌కు తెలియచేయమని ఆదేశించారు. అనంతరము పెన్నా కుందు నది సమీపంలో నీటి ప్రవాహాన్ని పరిశీలించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శివరామిరెడ్డి రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రపంచ ఆహార దినోత్సవ వేడుకలు




పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల లోని "ఆహార విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక కళాశాల"లో "ప్రపంచ ఆహార దినోత్సవ వేడుకలు " బుధవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలు కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్.మాధవ అధ్యక్షతన జరిగింది. ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా డాక్టర్ ఎమ్. హరిత, వైఎస్ఆర్ కడప ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ పాల్గొన్నారు. గౌరవ అతిథులుగా డాక్టర్ జి. కిషోర్ బాబు అసోసియేట్ డీన్, వ్యవసాయ కళాశాల, పులివెందుల మరియు డాక్టర్ ఆర్. నాగరాజు, అసోసియేట్ డీన్, ఉద్యాన కళాశాల, పులివెందుల పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్.మాధవ మాట్లాడుతూ "మెరుగైన జీవితం మరియు మంచి భవిష్యత్తు కోసం సరియైన ఆహారం" ఈ సంవత్సర వేడుకల నేపథ్యము గురించి సవివరంగా వివరించారు. భారత దేశంలో భవిష్యత్తు అంతా ఫుడ్ ప్రాసెసింగ్ రంగానిదే అని అన్నారు. విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ సరైన పౌష్ఠిక ఆహారం గురించి అందరికి అవగాహన కల్పించటంలో, ప్రాసెసింగ్ శాతం పెంచటానికి, ఫుడ్ వేస్టేజ్ అరికట్టడంలో అయిన ఫుడ్ టెక్నాలిజిస్ట్ పాత్ర కీలకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యార్థులు ఆహార కల్తీని ఎలా సులువుగా గుర్తించవచ్చో ప్రదర్శన నిర్వహించారు, మరియు నాల్గొవ సంవత్సర విద్యార్థులు తయారుచేసిన వివిధ రకాల ఆహార ఉత్పత్తులను ప్రదర్శన నిర్వహించారు. డాక్టర్ ఎమ్. హరిత, వైఎస్ఆర్ కడప ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ విద్యార్థుల తయారు చేసిన ఆహార ఉత్పత్తులను, ఆహారంలో కల్తీని సులువుగా గుర్తించే పరీక్షల ప్రదర్శన ఆసక్తిగా తిలకించి, విద్యార్థులకు కొన్ని సూచనలు, ఎఫ్.ఎస్.ఎస్.ఏ.ఐ పద్ధతుల గురించి చెప్పారు. ఈ సందర్భంగా కళాశాల ఎల్.బి.ఐ సెంటర్‌లో ఉన్న చిరుధాన్యాలు, పండ్లు ప్రాసెసింగ్ కోసం ఏర్పాటు చేసిన యంత్రాలు ఉపయోగ వివరాలు కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్.మాధవ, కళాశాల ఎల్.బి.ఐ ఇంచార్జి ఇంజినీర్ నజ్మా హఫీజ, అధ్యాపకుడు డాక్టర్ సాయి శ్రీనివాస్ వచ్చిన అతిథులకు వివరించి ప్రదర్శన చేసి చూపించారు. కళాశాలలో ఉన్న ప్రయోగశాలలు అతిథులు సందర్శించారు. ఈ కార్యక్రమానికి ఓ.ఎస్.ఏ. డాక్టర్ నివేదిత వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అరుణ, డాక్టర్ కీర్తి రెడ్డి, డాక్టర్ జయమ్మ, ఇంజినీర్ నజ్మా హఫీజ, ఓ.ఎస్.ఏ. డాక్టర్ నివేదిత, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ జాకిర్ బాషా, కె. సుబ్బారెడ్డి, పీ.డి డాక్టర్ రాజశేఖర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జడివానతో రోడ్లులన్నీ జలమయం



వేంపల్లె, మేజర్‌న్యూస్: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి వలన కురుస్తున్న జడివానతో రోడ్లులన్నీ జలమయం అయ్యాయి. గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో ప్రజలు అల్లాడుతున్నారు. వేంపల్లెలోని ఆయా ప్రాంతాల్లో రోడ్లు అన్ని జలమయం కావడంతో వాహనదారులకు, పాదచారులకు తీవ్ర ఇబ్బందులు కలిగాయి. గతంలో వేంపల్లెలో అండర్ డ్రైనేజీ కోసం గుంతలు తవ్వి విడిచి పెట్టడంతో వర్షపు నీరు నిలిచి పోయింది. బుధవారం వర్షం ఎడతెరిపి లేకుండా కురవడంతో వ్యాపారం లేక వ్యాపారస్తులు విలవిలలాడారు. రోడ్లపై జనసంచారం తగ్గి పోయింది. ఆయా గ్రామాల్లో సాగుచేసిన పంటల్లో వర్షపు నీరు నిలిచి పోవడంతో రైతులు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక పిరమిడ్ నగర్, రాజీవ్ నగర్, ఉషాకిరణ్ పాఠశాల రహదారిలో, కాలనీలో రోడ్లు అన్ని బురదమైయం అయ్యాయి. పులివెందుల రోడ్డులో కూడా రోడ్డంతా గుంతలమయం అయింది.

## తుఫాను ప్రభావంతో నేలకు ఒరిగిన వరి పంట పరిశీలించిన సహాయ వ్యవసాయ సంచాలకులు ఏవీ నరసింహారెడ్డి



కమలాపురం, మేజర్‌న్యూస్: గత రెండు రోజులుగా వస్తున్న వర్షాలకు మండల పరిధిలోని పలు పంటలు నీట మునిగాయి బుధవారం తుఫాను ప్రభావం వల్ల వచ్చిన అధిక వర్షానికి గంగవరం గ్రామం సమీపంలో వరి పంట నేలకొరిగింది దీనివల్ల నష్టపోతున్నామని రైతులు వాపోయారు ఇంకా రెండు రోజులు వర్షాలు ఉండడంతో ఇంకెంత పంట నష్టపోతుందోనని రైతుల ఆవేదన చెందుతున్నారు రైతులను ఆదుకోవాలని తెలిపారు అధిక వర్షాలకు పంట నీట మునిగిన విషయం తెలుసుకున్న కమలాపురం మండలంలోని గంగవరం గ్రామం నందు కమలాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు నరసింహారెడ్డి పర్యటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వరి, మినుము పంటలను పరిశీలించడం జరిగింది. ప్రస్తుతం తుఫాను వలన కమలాపురం,వల్లూరు మండలాలలో వరి పైరు 850 ఎకరాలలో నేలకొరకడం గమనించి ప్రాథమిక నివేదికను ఉన్నతాధికారులకు పంపించడం జరిగినది అని తెలిపారు.అలాగే మినుము పంట 250 ఎకరాలలో నీరు నిల్వ ఉండడం గమనించడం జరిగింది. వరి పంటలో పడిపోయిన దుబ్బులను నిలబెట్టి గుంపులుగా కట్టాలని సూచించారు.అలాగే గింజ మొలకెత్తకుండా, రంగు మారకుండా 50 గ్రాములు ఉప్పును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి అని తెలిపారు. మినుము, జొన్న, కంది నీరు నిల్వ ఉండకుండా బయటికి వదలాలి అని తెలిపారు. వర్షం ఆగిన వెంటనే ఎరువులు 19-19- 19 ను 5 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు ఈ విధంగా పిచికారి చేసుకోవడం వలన పంటలను కాపాడుకోవచ్చు అని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి సరస్వతి పలు గ్రామాలలో పంటలను పరిశీలించారు ఈ కార్యక్రమంలో గంగవరం గ్రామ వ్యవసాయ సహాయకులు పి. వెంకటకృష్ణ, గ్రామ రైతులు పాల్గొనడం జరిగినది.

# చెన్నూరులో సామాజిక తనిఖీ ప్రజావేదిక



చెన్నూరు మేజర్‌న్యూస్: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 18వ విడత 2023-24 సంవత్సరానికి సామాజిక తనిఖీలో భాగంగా బుధవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాల యం ఆవరణంలో ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించారు. డ్వామా అదనపు పి.డి.నాగరత్నమ్మ ఆధ్వర్యంలో 10 గ్రామ పంచాయతీలకు సంబంధించి ఏ ఏ పనులు చేపట్టడం జరిగిందో ఎంతెంత ఖర్చు చేశారో వివరంగా ప్రతి పనికి సంబంధించిన నివేదికలు చదివి వినిపించారు.18వ విడత సామాజిక తనిఖీకిలో భాగంగా చేపట్టిన పనులను ప్రజా వేదికలో చర్చించారు.సామాజిక తనిఖీ కార్యక్రమంలో 12 వేల రూపాయలు రికవరీ పెట్టినట్లు తెలిపారు.2500 రికవరి చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్,ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు,డివిఓ,ఎస్యోఓ, ఏపీవో శైలజ, హౌసింగ్ ఏఈ మినిల్,పి ఆర్ ఏఈ మల్లికార్జున రావు, ఉపాధి హామీ సిబ్బంది, హౌసింగ్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలపై రైతుల అప్రమత్తంగా ఉండాలి

### వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి



ముద్దనూరు, మేజర్‌న్యూస్: తుఫాన్ కారణంగా ఇటీవల కురుస్తున్న వర్షాలపై రైతులు అప్రమత్తంగా ఉండి, తమ పంటలను కాపాడుకోవాలని ముద్దనూరు వ్యవసాయ అధికారి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. బుధవారం ఆయన ముద్దనూరు మండలం లోని యామవరం గ్రామంలో, రైతులు సాగు చేసిన కొర్ర పంటను పరిశీలించి, రైతులకు తగు సూచనలు, సలహాలు అందించినట్లు మండల తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ మూడు రోజుల కురిసిన తుఫాన్ వర్షాలకు పంటలు దెబ్బతినకుండా తగు ముందస్తు చర్యలు ,యాజమాన్య పద్ధతులు రైతులకు తెలియ చేస్తున్నట్లు తెలిపారు. తుపాను వల్ల పడిన వర్షం నీరు పొలంలో అధికంగా నిలబడేసి పంటలు దెబ్బతినే అవకాశం ఉందని, కాబట్టి రైతులు మురుగునీరు బయటకు పోయే విధంగా మురుగు కాలువలు ఏర్పాటు చేసుకునేసి, తద్వారా నీరు బయటకు పంపించి పంటలు దెబ్బ తినకుండా చూసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యమ్.పి.ఈ ఓ.బి.గంగయ్య, సచివాలయ సిబ్బంది రమేష్ రెడ్డి,సాగర్ రైతులు, పాల్గొన్నట్లు తెలిపారు.

# పల్లె పండుగ కార్యక్రమంతో గ్రామపంచాయతీలో అభివృద్ధి

### టిడిపి మండల నాయకుడు బసిరెడ్డి రవీంద్రారెడ్డి



కలనపాడు, మేజర్‌న్యూస్ : కాశినాయన మండలంలోని పల్లె పండుగ కార్యక్ర మంతోని గ్రామ పంచాయతీలు అభివృద్ధి చెందుతాయని టిడిపి మండల నాయకుడు బసిరెడ్డి రవీంద్రారెడ్డి పేర్కొన్నారు.. బుధవారం పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా గొంటూ వారి పల్లె మిద్దెల గ్రామాల్లో నూతనంగా మంజూరైన సిమెంట్ రహదారుల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు టిడిపి నాయకులు పోలి రెడ్డి సచివాలయ సిబ్బంది టిడిపి నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సురభిలో మద్యం షాపును ప్రారంభించిన యజమానులు



చక్రాయపేట, మేజర్‌న్యూస్:మద్యం టెండర్లు ను దక్కించుకున్న షాపు యజమానులు రాష్ట్ర వ్యాప్తంగా మద్యం దుకాణాలను ప్రారంభిస్తున్నారు. సురభి గ్రామ పంచాయతీలోని నాగులగుట్ట పల్లె లో లక్కీ డ్రా ద్వారా చేజిక్కించుకున్న షాపు నెంబర్ 101 మద్యం దుకాణంను వారు ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం మద్యం ప్రియులకు ఇచ్చిన మాట ప్రకారం నాణ్యమైన మద్యంను అందించే ఉద్దేశంతో రూ.99కే క్వాటర్ బాటిళ్లను తీసుకొచ్చారు. పాత బ్రాండ్లను మళ్ళీ తీసుకొని వచ్చి కల్తీ లేని మద్యం అందిస్తామని షాపు యజమానులు తెలిపారు. ఈ కార్యక్రమంలో షాపు యజమానులు లోమడ రవీంద్రా రెడ్డి, దాసరి ఆంజనేయులు, గం గారపు రవీంద్రా రెడ్డి, రామాంజనేయ రెడ్డి, వెంకటరామి రెడ్డి, హరినాథ్ రెడ్డి, లోమడ భాస్కర్ రెడ్డి, శివ రామిరెడ్డి, బాలే రామంజూల్ రెడ్డి, గణేష్ రెడ్డి పలువురు మండల నాయకులు పాల్గొన్నారు.

## నిరుపయోగంగా మారిన చెత్త సంపద కేంద్రాలు



తొండూరు, మేజర్‌న్యూస్ : ప్రజాధనం రూ. లక్షల నిధులతో నిర్మించిన చెత్త సంపద కేంద్రాలను పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం వల్ల నిరుపయోగంగా మారాయి. అవి కాస్త మందు బాబులకు అడ్డాగా మారుతున్నాయి. తొండూరు మండల పరిధిలోని 15 గ్రామ పంచాయితీలు న్నాయి. ప్రతి గ్రామ పంచాయితీ పరిధిలో చెత్త సంపద కేంద్రాలు నిర్మించారు. ఆయా గ్రామాల్లోని వీధులు,ఇళ్లలో చెత్తను సేకరించడానికి పారిశుధ్య కార్మికులను నియమించారు. పారిశుధ్య కార్మికులు సేకరించిన చెత్తను తొలగించడానికి కేంద్ర ప్రభుత్వం వాహనాలు,ట్రైసైకిల్ ఏర్పాటు చేసింది. వాటి ద్వారా చెత్తను సేకరించి కేంద్రాల్లో కంపోస్టు ఎరువులు తయారుచేసి, రైతులను విక్రయించాల్సి ఉంది. గ్రామాల్లో పారిశుభ్రం,వర్మీ కంపోస్టులకు మంచి డిమాండ్ ఉంది. అయినా వాటిని అమలు చేయడంలో అధికారులు పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో రూ.లక్షల నిధులతో నిర్మించిన చెత్త సంపద కేంద్రాలు నిరుపయోగంగా మారుతున్నాయి.

## పాస్టర్లకు గౌరవేతనం విడుదల చేయాలి : పాస్టర్ పి మహేష్



కడప రూరల్, మేజర్‌న్యూస్: ప్రపంచ పాస్టర్ల దినోత్సవం సందర్భంగా కడప నగరం 48 డివిజన్ కృపా కాలనీ సందున్యా నేటివ్ కృపా మినిస్ట్రీస్ అధ్యక్షులు పాస్టర్ పి.మహేష్, సిస్టర్ శాంతమ్మలు మాట్లాడుతూ గత ప్రభుత్వం పేద పాస్టర్లను గుర్తించి ఐదువేల గౌరవ వేతనం ఇచ్చిందని, అదేవిధంగా ఈ ప్రభుత్వంలో కూడా పాస్టర్లకు గౌరవ వేతనం త్వరగా విడుదల చేయాలని, అదేవిధంగా క్రిస్టియన్ మైనార్టీ నిధులు, చర్చి నిర్మాణాలకు కాంపౌండ్ వాల్ మరమత్తులకు నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. సూపర్ సిక్స్‌లో పొందుపరిచిన పాస్టర్ల గౌరవ వేతనం అందించి ఆదుకోవాలని కోరారు. రాజులు అధికారులు, ప్రజల క్షేమం కొరకు నిత్యం ప్రార్థనలు చేస్తు దైవ సేవలో భాగంగా సామాజిక సేవలు చేస్తున్న దైవ సేవకులను మరువకూడదని సూచించారు ఈ ప్రభుత్వం ప్రజలకు మంచి చేసి ప్రజల మన్ననలు పొందాలని కోరారు దేశంలో, రాష్ట్రంలో పాస్టర్లపై చర్చిలపై దాడులు జరగకుండా ఈ ప్రభుత్వం చూడాలని అదేవిధంగా మత స్వేచ్ఛను భంగం కలిగిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వాసులు పి.రవితేజ, శాంతిరాజు, రోజా, సరళ, నరసయ్య, వెంకటేష్, అంజలి తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ బద్వేలు మండల నూతన కమిటీ ఎన్నిక

### అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఎస్.దేవానందం, కె.సుధాకర్



గోపవరం, మేజర్‌న్యూస్: యుటీఎఫ్ బద్వేలు మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. బుధవారం ఉదయం బద్వేలులోని బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన యుటిఎఫ్ బద్వేల్ మండల మహాసభలో మండల కమిటీని ఎన్నుకున్నారు గౌరవాధ్యక్షులు యస్.సుబ్బరాజా అధ్యక్షులు ఎస్.దేవానందం (చినబాబు) సహాధ్య క్షులు ఎం.నరేష్, సి.శివ భారతి, ప్రధాన కార్యదర్శి కె.సుధాకర్, ట్రెజరర్ ఎ.గుర్రయ్య, కార్య దర్శులు బి.వి.శ్రీనివాసులరెడ్డి, ఎం.గుర్రయ్య, ఆర్.రాజా, ఎన్.శ్రీధర్ రెడ్డి, ఎన్.విజయభాస్కర్, ఓ.సాహిత్య సుధారాణి, శ్రీకాంత్, టి.పెంచలయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు మాదన విజయకుమార్ డి.గురుప్రసాద్, టి.శివప్రసాద్, ఎస్.దేవానందం, కె.సుధాకర్, పాలా శ్రీనివాసుల రెడ్డి, పి.చక్రపాణి, పి.మ స్తాన్ రెడ్డి, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎన్.పవన్ కుమార్, సభ్యులు ఎస్.గౌస్ బాషా, కె.మురళీకృష్ణలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల పరిశీలకులుగా యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి డి.గురుప్రసాద్, ఎన్నికల అధికారిగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎస్.ఓబుల్ రెడ్డి వ్యవహరించారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఎస్.దేవానందం, కె.సుధాకర్‌లు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నాయన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు కృషి చేస్తూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేపడతామని పేర్కొన్నారు.

## ఎడతెరిపి లేని వర్షం ఆందోళనలో వ్యవసాయ రైతులు ప్రజలు

కలసపాడు, మేజర్‌న్యూస్: ఇటీవల వారం రోజులుగా తుపాను ప్రభావంతో ఎడతెరిపిలేని వర్షం కురుస్తుండడంతో వ్యవసాయ రైతులు సామాన్య ప్రజలు ఆందోళనలో ఉన్నారు. గత నాలుగు రోజులుగా ఏడతెరిపిలేని వర్షంతో ప్రజలు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారని పనులు లేక వేసిన పంటలు చేతికి అందగా గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రజా జీవనంలో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని పలువురు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇటీవల రాత్రి పగలు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం దెబ్బకు వృద్ధులు వికలాంగులు ఇబ్బందులకుగురవుతున్నారు. కొన్ని కుటుంబాలలో కూలిపోయే ఆధారపడి కుటుంబాలు పలు ఇబ్బందులకు గురవుతున్నామని పనులు లేకపోయే సరికి వాళ్ళు ఇబ్బందులకు గురవుతున్నామని పలువురు పేర్కొంటున్నారు. ప్రభుత్వం పేదల జీవన విధానం పై దృష్టి నిలిపి వారిని ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

## నూతన వైన్ షాపు దుకాణాన్ని ప్రారంభించిన టిడిపి నేతలు



కలసపాడు,మేజర్‌న్యూస్ : కలసపాడు మండలంలోని స్టేట్ బ్యాంక్ ఎదురుగా నూతన వైన్ షాపును పామూరు బాలిరెడ్డి అమర్నాథ్ రెడ్డి రమణా రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా మద్యం దుకాణ యాజమాన్యులు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధన మేరకే మద్యం ప్రియులకు మద్యం అందిస్తామని వారన్నారు ఈ కార్యక్రమానికి మండల టిడిపి నేతలు మండల ప్రజలు పాల్గొన్నారు.

## వర్షానికి దెబ్బతిన్న పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారిణి



చెన్నూరు, మేజర్‌న్యూస్: తుపాను కారణంగా మండలంలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి మండలంలోని చెన్నూరు,రామనపల్లి, దౌలతాపురం, బయనపల్లి రైతు సేవా కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో రైతులు సాగు చేసిన పంటలు వర్షానికి నేల కొరిగి,నిటమునిగి దెబ్బతిన్న పంటలను పరిశీలించినట్లు మండల వ్యవసాయ అధికారిణి శ్రీదేవి తెలిపారు.వర్ష ప్రభావానికి నేల కొరిగి, నిటమునిగి దెబ్బతిన్న పంటలను బుధవారం మండల వ్యవసాయ అధికారిణి శ్రీదేవి ఆయా రైతు సేవా కేంద్రం సిబ్బందితో కలిసి పంటలను పరిశీలించి పంట నష్టాన్ని అంచనా వేసినట్లు తెలిపారు.ప్రాథమిక అంచనా ప్రకారం వరి 982 ఎకరాల్లో, మొక్క జొన్న 5 ఎకరాల్లో పంట దెబ్బతిన్నట్లు ఏవో తెలిపారు.మండలంలోని రెవిన్యూ గ్రామాలలో పంట నష్టం అంచనా నివేదికను ఉన్నతాధికారులకు పంపిచామని తెలిపారు.ఈ పరిశీలనలో గ్రామ వ్యవసాయ సహాయకులు చరణ్ కుమార్ రెడ్డి,నాగేశ్వరి,మహమ్మద్ రఫీ, సునీల్ ,రైతులు,పాల్గొన్నారు.

**పంట నమోదు పై రైతు సేవా కేంద్రాల్లో గ్రామసభలు**

మండలంలో ఉన్న కనపర్తి,చిన్నమాచుపల్లి, బయనపల్లి,శివాలపల్లి, ఉప్పరపల్లి,గుర్రంపాడు రైతు సేవా కేంద్రాల్లో రైతులతో గ్రామసభ నిర్వహించి ఖరీఫ్ 2024 పంట నమోదు జాబితాను ప్రదర్శించి రైతులకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని చెప్పడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా రైతు సేవా కేంద్రాల అధికారులు,రైతులు పాల్గొన్నారు.




## భూమయ్య గారి పల్లి గ్రామంలో భాగవత సప్తాహము



వేముల, మేజర్‌న్యూస్: వేముల మండలం పరిధిలోగల భూమయ్య గారి పల్లి గ్రామంలోని స్థానిక శ్రీ సీతరాముల ఆలయంలో "భాగవత సప్తాహము" ను ఈనెల 12వ తేదీ అనగా శనివారం నాటినుండి ప్రారంభించడం జరిగింది. అయితే ఈ కార్యక్రమం శుక్రవారం అనగా రేపటికి ముగియనున్నదని పులివెందుల భాగవత భక్త సమాజం, భూమయ్య గారి పల్లె గ్రామ పెద్దలు, నిర్వాహకులు తెలిపారు. కాబట్టి ప్రతి ఒక్కరు కూడా తమ సమయాన్ని కేటాయించి భాగవత గొప్పతనాన్ని తెలుసుకోవాలనీ గ్రామ ప్రజానీకం కోరారు. అయితే వీరిని భూమయ్య గారి పల్లి గ్రామ పెద్దలు, ప్రజలు ఆహ్వానించి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం బుధవారం ఐదవరోజు సందర్భంగా భాగవతంలోని దశమ స్కంధం పూర్వభాగంలోని శ్రీకృష్ణుని యొక్క జననము, బాల్యము, శ్రీకృష్ణ లీలలు లాంటి ఘట్టాల గురించి చక్కగా భాగవతులు పఠనము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజలు, భాగవతులు, భాగవతోత్తములు, భాగవత భక్తులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసి శ్రీకృష్ణ పరమాత్మ యొక్క కృపాకటాక్షములకు పాత్రులవుతారని ఆలయ అర్చకులు, గ్రామ పెద్దలు, నిర్వాహకులు, గ్రామ ప్రజలు కోరారు.

## విద్యార్థుల సౌలభ్యం కోసమే డైనింగ్ హాల్ నిర్మాణం

### పనులను పరిశీలించిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : విద్యార్థుల సౌలభ్యం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డైనింగ్ హాల్ నిర్మాణం చేపట్టామని,హాల్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే షాజహాన్ బాషా అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో జడ్పీ హైస్కూల్ నిర్మాణంలో ఉన్న డైనింగ్ హాలు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మధ్యాహ్న భోజన సమయంలో భోజనం చేయడానికి ఇబ్బందులు లేకుండా డైనింగ్ హాల్ నిర్మించేందుకు చర్య లు చేపట్టడం జరిగిందన్నారు. సంబంధిత అధికారులు,కాంట్రాక్టర్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. కాంట్రాక్టర్ మల్లికార్జున డైనింగ్ హాల్ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నారని కితాపునిచ్చారు. నిర్దేశించిన గడువులోగా నిర్మాణాన్ని పూర్తి చేయగలరని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట ఎంఈఓ ప్రభాకర్ రెడ్డి, జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి, టిడిపి నాయకులు నాగళ్ల శివన్న, శ్రీనివాసులు, నాగార్జున బాబు, షంషీర్, మల్లికార్జున నాయుడు, జీవి నాయుడు, శేఖర్, మహమ్మద్ ఖాన్, ఖాజాహుస్సేన్, హరి, ఎన్ఎల్ఎఫ్ ఫౌండేషన్ లతీఫ్ పాల్గొన్నారు.

## ఎర్రచందనం దొంగ అరెస్టు

### నాలుగు దుంగలు స్వాధీనం



రామాపురం మేజర్ న్యూస్: మండలంలోని మేదరపల్లి చెక్పోస్ట్ వద్ద నాలుగు ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకుని కారుతో సహా ఒక వ్యక్తిని అరెస్టు చేసినట్లు రామాపురం ఎస్ఐ వెంకట సుధాకర్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నాకు రాబడిన సమాచారం మేరకు అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాలతో రాయచోటి డి.ఎస్.పి బాలకృష్ణ లక్కిరెడ్డిపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్.వి. కొండారెడ్డి పర్యవేక్షణలో మండలంలోని మేదరపల్లి చెక్పోస్ట్ వద్ద నా సిబ్బంది సహాయంతో వాహ నాలు తనిఖీ చేస్తుండగా కడప నుండి వస్తున్న ఇన్నోవా కార్‌ను తనిఖీ చేయగా అందులో కడపకు చెందిన షేక్ జిలాని భాష నాలుగు ఎర్రచందనం దుంగలు తరలిస్తూ పట్టు పడ్డాడు. నాలుగు ఎర్రచందనం దుంగలు కారుతో సహా వాటి విలువ సుమారు12,18,775 రూపాయలు ఉంటుందని వాటిని స్వాధీనం చేసుకొని ముద్దాయి పైన కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపడం జరిగిందని ఈ కేసుకు సంబంధించి మరి కొంతమంది ముద్దాయిలను అరెస్టు చేయాల్సి ఉందని ఆయన తెలిపారు.

## ఆంజనేయస్వామి గుడినే కూల్చేశారు



ములకలచెరువు, మేజర్‌న్యూస్ తంబళ్లపల్లి నియోజకవర్గం ముల కల చెరువు మండలం మండల పరిధిలోని కనుగొండరాయ స్వామి దేవస్థానానికి ముందు వైపు ఉన్న అభయాంజనేయ స్వామి గుడిని గుప్త నిధులు తవ్వకాల కోసం ధ్వంసం చేశారని మండలవాసులు తెలుపుతున్నారు. ఈ ఘటన సోమవారం అర్ధరాత్రి సమయంలో జరిగి ఉండొచ్చని మండల వాసులు చెప్తున్నారు. గుడిని కూల్చేశారంటే ఏ ప్రమాదం తలెత్తుతుందోనని మండల వాసులు భయాందోళనకు గురవుతున్నారు.

## వర్షాలకు కురుస్తున్న సమయంలో పంట కోతలు వద్దు

### మండల వ్యవసాయ అధికారి నాగమణి



రామాపురం మేజర్ న్యూస్ : ప్రస్తుతం వేరుశెనగ పంట వరి పంట కోత సమయమని వర్షాలు కురుస్తున్న సమయంలో పంట కోతలు చేపట్టవద్దని మండల వ్యవసాయ అధికారి వై నాగరాణి రైతులకు సూచించారు మండలంలోని గోపగుడిపల్లి కల్పనాయని చెరువు గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖరీఫ్ లో సాగు చేసిన వరి పంట వేరుశనగ పంట కోతదశలో ఉన్నాయని వర్షాలు పడేటప్పుడు పంట కోతలు చేపట్టవద్దని రైతులకు తెలియజేశారు ప్రస్తుతం వర్షాలు కురుస్తునంతో వరి పొలాల్లో నీరు నిలువ లేకుండా కాలువలతో నీటిని బయటికి పంపాలన్నారు వరి గింజ రంగు మారకుండా ఉండేందుకు కార్బెండిజం ఒక గ్రామం మ్యాకోజాబ్ రెండు గ్రాములు లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు వరి కంకులు బరువుకు చిన్నపాటి గాలితోలిన కింద పడిపోయే అవకాశం ఉందని నీళ్ల తగలకుండా వరి పంటను గుబురుగా కట్టాలన్నారు వర్షానికి వరి కంకులు మొలకలు రాకుండా ఉండడానికి ఉప్పు ద్రావణం కంకుల పై పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది రైతులు పాల్గొన్నారు

## విధులు పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

### ఎమ్మెల్యే షాజహాన్ బాషా



మదనపల్లె,మేజర్ న్యూస్ : విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్య లు తప్పవని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా తెలిపారు. బుధ వారం చీకిల బైలు పంచాయతీ గ్రామ సచివాలయాన్ని ఆయన ఆక స్మికం గా తనిఖీ చేశారు. రికార్డులను తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచ నలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాల యం ఉద్యోగులు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. ప్రజలకు సంబంధించిన అన్ని సేవలు సచివాలయాల ద్వారా పొందుతున్నారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ పారదర్శకంగా అందేలా చూడా లన్నారు. విధులకు గైర్హాజరు కావడం,నిర్లక్ష్యంగా వ్యవహరించడం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సర్పంచ్ మండ్యం ప్రభాకర్, స్థానిక టిడిపి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజంపేటలో పలు ప్రదేశాలు జలమయం



రాజంపేట మేజర్ న్యూస్: భారీ వర్షాల కారణంగా రాజంపేట పట్టణంలోని పలు కాలనీలు, రోడ్లు జలమామయ్యాయి. నీట మునిగిన పలు ప్రదేశాలను రాజంపేట సబ్ కలెక్టర్ వై కోమ్ నిదియా దేవి, మున్సిపల్ కమిషనర్ బుధవారం పరిశీలించారు. పట్టణంలో నీరు నిలబడకుండా చూడాలని కమిషనర్‌కు ఆమె ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచనలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## తుఫాన్ ప్రభావంతో 41 మిల్లీమీటర్ల వర్షపాతం



సుండుపల్లి మేజర్ న్యూస్ రెండు రోజులుగా తుఫాను ప్రభావంతో వర్షపాతం బుధవారం సాయంకాలం 6 గంటలకు సమయానికి 40 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదై నట్లు అధికారులు తెలిపారు. సుండుపల్లి మండల వ్యాప్తంగా తుపాన్ ప్రభావం వల్ల మండల రెవెన్యూ అధికారులు చెరువుల దగ్గర ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు.ఎటువంటి ప్రాణనష్టం ఆస్తి నష్టం జరగకూడదనికలెక్టర్ ఆదేశాల మేరకు మండల రెవెన్యూ అధికారులు ఎప్పటికప్పుడు గ్రామాల్లో ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా సహాయ చర్యలు చేపడానికి కృషి చేస్తున్నారు. జిల్లా కేంద్రాలలో నియోజకవర్గ కేంద్రాలలో మండల కేంద్రాలలో కంట్రోల్ రూమ్‌లో ఏర్పాటు చేయడం జరిగిందని ఎటువంటి ఇబ్బంది జరిగిన వెంటనే కంట్రోల్ రూమ్‌కి ఫోన్ చేసి ప్రజలు తెలియజేయాలని రెవెన్యూ అధికారులు తెలిపారు.

## ముంచెత్తిన భారీ వర్షం, ప్రజలను పరామర్శించిన సాయి వికాస్ రెడ్డి



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ (రూరల్) రైల్వే కోడూరు నియోజకవర్గంలో రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో జన జీవనం అస్తవ్యస్తంగా తయారయింది. రైల్వేకోడూరు పట్టణంలోని గుంజే నీరు, చిట్వేలి రోడ్డు, రాఘవరాజుపురం ప్రాంతాలలో ఉన్న వంకలు భారీగా పొంగి పొర్లాయి, పట్టణంలోని పలు వీధులు జలాశయాన్ని తలపించాయి. ముఖ్యంగా ప్రధాన రహదారి వీధుల్లో ఉన్న డ్రైనేజీ పూర్తిస్థాయిలో నిండిపోయి ప్రధాన రహదారికి అడ్డంగా ప్రవహించడంతో పాదాచారులకు, వాహన దారులు, పనులు లేక కూలీలు పలు రకాల ఇక్కట్లకు గురయ్యారు. వీరిని ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# నేలవాలిన వరి... పడిపోయిన విద్యుత్ స్తంభం





లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ లక్కిరెడ్డిపల్లి మండలంలోని మద్దిరేవుల గ్రామము, సోమలవాండ్ల పల్లెలోని తోట వెంకట శివమ్మ నేలకు వంగిన వరి పంట , ఈసారి నీళ్లు సరిగ్గా లేక అర్ధ ఎకరా వరి సాగు చేశారు. మూడు రోజులుగా కురిసిన వానకు అంతా నేలకు పడిపోయిందని శివమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. పంట చేతికొస్తే కానీ జీవనం గడవని బతుకులు మావి అని వాపోయారు. ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందించాలని ఆదుకోవాలని శివమ్మ కోరు తున్నారు.

మండలంలోని పందోళ్ళపల్లి గ్రామం బురుజు పల్లిలో పిడతల వెంకటసుబ్బమ్మ వ్యవసాయ పొలంలో మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు వ్యవసాయ బోరుకు సంబందించి మూడు స్తంభాలు పడిపోయాయి. అధికారులు మరమ్మతులు చేపట్టాలని రైతు తెలిపారు.

# తంబళ్లపల్లెలో వర్షంలోనూ పల్లె పండగకు నీరాజనాలు

## టిడిపి ఇంచార్జ్ దాసరిపల్లి జయ చంద్ర రెడ్డి



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ తంబళ్లపల్లె మండలంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లెపండుగ కార్యక్రమానికి జడి వానలోనూ ప్రజల నుండి విశేష ఆదరణ లభించినట్లు తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్రరెడ్డి కొనియాడారు. బుధవారం ఆయన పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా తంబళ్లపల్లె పంచాయతీ సిద్ధారెడ్డి గారి పల్లె, రెడ్డి కోటలలో సిసి రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి కూటమి ప్రభుత్వం పారదర్శక పాలనతో ప్రజలను రంజింపజేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. మండలానికి మంజూరైన ఎనిమిది సిసి రోడ్లు 32 లక్షల నిధులతో శరవేగంగా పూర్తి చేయడానికి కృషి చేస్తున్నట్టు చెప్పారు. నేటి మా కూటమి ప్రభుత్వం నాటి వైకాపా అవినీతి ప్రభుత్వానికి నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని నేడు ప్రజలు ఎక్కడికి వెళ్లినా ప్రభుత్వానికి బ్రహ్మరథం పడుతున్నట్లు చెప్పారు. సంక్రాంతి నుండి తంబళ్లపల్లె నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగం ఉంచుకుంటాయని తెలిపారు. ఉపాధి హామీ ద్వారా నేడు పల్లె సీమలు అభివృద్ధి వైపు పరుగులు పెట్టడం ఖాయమని ప్రతి పనిలో నాణ్యత లోపించకుండా చేయడానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. అధికార యంత్రాంగం సైతం కూటమి ప్రభుత్వం అభివృద్ధి పనులకు పూర్తిస్థాయిలో సహకరించాలని తద్వారా తంబళ్లపల్లె నియోజకవర్గం అభివృద్ధి కోసం తమ వంతు సహకారం అందివ్వాలని కోరారు. అనంతరం మండలం లోని పాత బస్టాండు, బాల్ రెడ్డి గారి పల్లి, కోసువారి పల్లి, కురవపల్లి సిసి రోడ్లకు మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి శంకుస్థాపన చేశారు. ఇందులో భాగంగా పరసుతోపు పంచాయతీ కురవపల్లిలో కార్యదర్శి సోముశేఖర్, రెడ్డెప్ప రెడ్డి, పురుషోత్తం ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడు, ఎంపీడీవో ఉపేందర్‌రెడ్డి, ఏఈ హరినాథ్, ఏపీఓ అంజ నప్ప, ఈసీ రామన్న, మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి, సిద్ధమ్మ, మాజీ జెడ్పిటిసి రామచంద్ర, సర్పంచ్ నారాయణ, బిఎంఆర్, మాజీ సర్పంచ్ పద్మనాభరెడ్డి, బేరి శ్రీనివాసులు, పురుషోత్తం, ముద్దలదొడ్డి వెంకటరెడ్డి, నరసింహులు, సామిరెడ్డి టిడిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యం... తృటిలో తప్పిన పెను ప్రమాదం






చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం చిట్వేలి మండల ప్రజలకు వరప్రదాయని అయినా ఎల్లమ్మరాజు చెరువు తూము దగ్గర ఏర్పడిన సమస్యను అధికారుల దృష్టికి తీసుకు పోయినప్పటికీ కూడా అధికారుల నిర్లక్ష్యం ప్రశువుటంగా కనబడుతుంది మూడు రోజుల నుంచి భారీ వర్షాలు కురుస్తున్న విషయం వర్షాధారం మీద ఆధారపడి అనేక మంది రైతులు పంటలు సాగు చేసుకుంటూ ఉంటారు చెరువు నిండిందంటే రైతులకు పండగ వాతావరణం ఎంతోమందికి జీవనాధారంగా ఉంటుంది కొంతమంది స్వార్థ ప్రయోజనాల కోసం చెరువు దగ్గర తూము సమస్య సృష్టించారని కొన్ని పత్రికలలో వార్తలు వచ్చినప్పటికీ కూడా అధికారుల స్పందన నామమాత్రం ముఖ్యంగా సంబంధిత సాగనీటిశాఖ అధికారులు నిద్ర మత్తులో ఉన్నారు అని ప్రజలు ఆరోపిస్తున్నారు అసలే నీటి సమస్యతో గతంలో మండల ప్రజలు ఏ స్థాయిలో ఇబ్బంది పడ్డారు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు భూగర్భ జలాలు అడుగంటి పోతున్న ప్రస్తుత తరుణంలో చెరువులు నీరు వృధాగా పోతుందని ఎంత ఏ స్థాయిలో అధికారులకు తెలియజేసిన స్పందన నామమాత్రంగా ఉండడం భారీ వర్షాలు వస్తున్న విషయాన్ని చెరువును చూడడానికి రైతులు వెళ్లిన సందర్భంలో వారు గమనించి తక్షణమే రాచపల్లికి చెందిన కొంతమంది యువకులు చూపించిన చొరవ వారిని అభినందించక తప్పదు తక్షణమే సాగునీటి శాఖ అధికారులకు తాసిల్దార్‌కు సమాచారమిచ్చి సాగునీటి శాఖ అధికారిని అక్కడికి పిలిపించుకుని ఆయన సమక్షంలోనే ఎల్లమ్మ రాజు తూము మరమ్మత్తు చర్యలు చేపట్టడం జరిగింది ఏది ఏమైన ప్పటికీ నీటి విలువను ప్రతి ఒక్కరూ గమనించాలి ఉన్న నీటిని పొదుపుగా వాడుకోవాలి అని భూగర్భ శాస్త్రజ్ఞులు సామాజికవేత్తలు ఘోషిస్తున్నప్పటికీ కొంతమంది ఇలా నీటి వృధా కు పూనుకోవడం దానికి అధికారులు స్పందించకపోవడం బాధాకరమని ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు

# మునక ప్రాంతాల వాసులు అప్రమత్తంగా ఉండండి

## ఎమ్మెల్యే అరవ శ్రీధర్, సబ్ కలెక్టర్ నిధియా దేవి



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ (రూరల్) మండలంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు సంబంధిత ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలని రైల్వేకోడూరు ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్, రాజంపేట సబ్‌కలెక్టర్ నిధియాదేవి అన్నారు. బుధవారం రైల్వేకోడూరు నియోజక వర్గంలో పలు మునక ప్రాంతాలను సందర్శించి అక్కడ బాధితులను పరామర్శించారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని అవసరమైన వారికి దగ్గరగా ఉన్న పాఠశాలల్లో తల దాచుకునేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ తెలిపారు. ముఖ్యంగా వర్షాల సమయంలో ప్రజలు ఇండ్ల నుండి బయటకు రాకుండా ఇంటి వద్దనే ఉండాలని విద్యుత్ వైర్ల వద్ద అప్రమత్తంగా ఉండి వారి వారి ప్రాణ రక్షణ కల్పించుకోవాలని తెలియజేశారు. ముందుగానే జిల్లా ఉన్నత అధికారులు వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు. ముఖ్యంగా ప్రతి ఒక్క అధికారి అప్రమత్తంగా ఉండి ఎక్కడ ఏ చిన్న సమస్య వచ్చినా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి, రెవిన్యూ అధికారులు తహసిల్దార్, ఆర్ ఐ, సీఐ హేమచంద్ర, ఎస్సై నవీన్, ఎంపీడీవో సిహెచ్ నాగార్జున, టిడిపి నాయకులు పందేటి వెంకటరామరాజు, తాతంశెట్టి నాగేంద్ర, ఈవో ప్రసాద్, సుధీర్, అనంత రాజుపేట .2 విఆర్ఓ శ్రీనువాసులు, రెవెన్యూ సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నగరంలోని పలు ప్రాంతాలను పరిశీలించిన అదనపు కమిషనర్ రాకేష్ చంద్రం



కడప కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :కడప నగరంలో బుధవారం అదనపు కమిషనర్ కే. రాకేష్ చంద్రం మార్నింగ్ విజిట్‌లో భాగంగా గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా అశోక్ నగర్, అప్సర సర్కిల్ నుండి వై జంక్షన్ వరకు, గురుకుల్ విద్యాపీఠ మరియు వినాయక నగర్ సర్కిల్ ప్రాంతాల్లో నీటి నిలువులను పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో నీరు నిలువ ఉండడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఇంజనీరింగ్ విభాగ అధికారులతో కలిసి సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టారు. జట్టింగ్ మిషన్ సహాయంతో నీటిని తొలగించే ప్రక్రియలను వేగవంతం చేయాలని, నీరు నిలువకుండా తక్షణమే పరిష్కార మార్గాలను అమలు చేయాలని ఇంజనీరింగ్ విభాగ అధికారులకు అదనపు కమిషనర్ ఆదేశాలు ఇచ్చారు. కడప కోర్టు వద్ద నుండి ఆర్టీసీ సర్కిల్ వరకు ఉన్న నీటిని కూడా వెంటనే తొలగించే చర్యలు తీసుకోవాలని శానిటేషన్ మరియు ఇంజనీరింగ్ విభాగ అధికారులకు సూచించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ విభాగ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ధనలక్ష్మి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నారాయణస్వామి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వేణుగోపాల్, అసిస్టెంట్ ఇంజనీర్లు మరియు ఇతర నగరపాలక సిబ్బంది పాల్గొన్నారు.